క్లుప్తంగా

రామాపురం అభివృద్ధికి కృషి



సర్పంచ్‌గా బాధ్యతలు తీసుకుంటున్న సువార్తమ్మ

అవుకు: రామాపురం గ్రామాభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని నూతన సర్పంచ్ సువార్తమ్మ తెలిపారు. గతంలో సర్పంచ్‌గా ఉన్న చౌడమ్మ అనారోగ్య సమస్యలతో సెలవు పెట్టారు. ఈ మేరకు ఉన్నతాధికారులు పరిశీలించి సువార్తమ్మ చెక్ పవర్ బాధ్యతలను అప్పగించారు. సర్పంచ్ మాట్లాడుతూ గ్రామంలో ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. అలాగే ప్రజలు కూడా గ్రామాభివృద్ధికి సహకరించాలని కోరారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు సుధాకర్, చక్రపాణి పాల్గొన్నారు.

భూముల రీసర్వేకు రైతులు సహకరించాలి



సర్వేను పరిశీలిస్తున్న తహసీల్దార్

కొలిమిగుండ్ల: ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన భూముల రీసర్వేకు రైతులు రెవెన్యూ సిబ్బందికి సహకరించాలని తహసీల్దార్ దోనీ ఆల్‌ఫ్రెడ్ సూచించారు. శుక్రవారం తుమ్మలపెంట రెవెన్యూ పరిధిలో జరుగుతున్న రీసర్వే పనులను డిప్యూటీ తహసీల్దార్ నాగేశ్వరరెడ్డితో కలిసి ఆయన పరిశీలించారు. మండలంలో మూడో విడతలో తుమ్మలపెంట, బెలుం, ఎస్.చెన్నంపల్లె, బెలుం శింగవరం, చింతలాయిపల్లె, కోటపాడు, ఇటిక్యాల, కల్వటాల గ్రామాల్లో భూముల రీసర్వే చురుగ్గా జరుగుతుందన్నారు. ఈఎనిమిది గ్రామాల్లో 29,396.16 ఎకరాల భూమి ఉందన్నారు. ఇప్పటికే చెన్నంపల్లెలో సర్వే పూర్తయిందన్నారు.

ఫ్యామిలీ డాక్టర్ సేవలను సద్వినియోగం చేసుకోండి



చిన్నారికి ఆరోగ్య పరీక్షలు చేస్తున్న డాక్టర్ వినోద్ కుమార్

అవుకు: రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఫ్యామిలీ డాక్టర్ వైద్య విధానాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఉప్పలపాడు పీహెచ్‌సీ డాక్టర్ వినోద్ కుమార్ సూచించారు. శుక్రవారం మండల కేంద్రం అవుకు–2 గ్రామ సచివాలయ పరిధిలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. సాధారణ జబ్బులతోపాటు గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు ఆరోగ్య పరీక్షలు చేశారు. అవసరం మేరకు ఉచితంగా మందులు అందజేశారు. బెడ్డికే పరిమితమైన ఇద్దరికి వైద్య పరీక్షలు చేసి, ఉచితంగా మందులను పంపిణీ చేశారు. అదేవిధంగా బెడ్డికే పరిమితమైన రోగుల ఇళ్ల వద్దకు డాక్టర్‌తోపాటు సిబ్బంది వెళ్లి వైద్య పరీక్షలు చేశారు. కార్యక్రమంలో సీహెచ్‌ఓ ఫర్హానా, ఏఎన్‌ఎం దానమ్మ తదితరులు పాల్గొన్నారు.

ఆరుతడి పంటలు వేసుకోవాలి

కోవెలకుంట్ల: వర్షాభావ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని రబీ సీజన్‌లో వరిసాగుకు బదులు ఆరుతడి పంటలు సాగు చేసుకోవాలని ఏఓ నిరంజన్ సూచించారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఎగువ ప్రాంతాల్లో వర్షాలు కురియకపోవడంతో శ్రీశైలం జలాశయంలో ఆశించిన స్థాయిలో నీటి లభ్యత లేదన్నారు. రాబోయే రోజుల్లో ఎస్సార్బీసీ, కేసీ కెనాల్, కుందూనదికి పూర్తిస్థాయిలో నీరు వచ్చే పరిస్థితులు లేవన్నారు. రైతులు వరి స్థానంలో ఆరుతడి పంటలైన మినుము, పెసర, కొర్ర తదితర పంటలు సాగు చేయాలని సూచించారు.

కార్టిలైజర్ మిషన్ అందజేత

కోవెలకుంట్ల: స్థానిక కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌కు రోగుల సౌకర్యార్థం రోటరీక్లబ్ ఆధ్వర్యంలో శుక్రవారం కార్టిలైజర్ మిషన్ అందజేశారు. ధన్వంతరి జయంతిని పురస్కరించుకుని ముందుగా చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సీహెచ్‌సీ ఇన్‌చార్జ్ డాక్టర్ చంద్రశేఖర్ రెడ్డి, రోటరీక్లబ్ మాజీ అధ్యక్షులు మోహనమూర్తి, బాలాంజనేయరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి

కోవెలకుంట్ల: వాహనచోదకులు తప్పనిసరిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని ఎస్‌ఐ వెంకటరెడ్డి సూచించారు. కోవెలకుంట్ల– నంద్యాల ఆర్ అండ్‌బీ రహదారిలోని పోలీస్‌స్టేషన్ వద్ద శుక్రవారం వాహనాల తనిఖీ నిర్వహించారు. నంద్యాల, ఆళ్లగడ్డ, జమ్మలమడుగు, బనగానపల్లె తదితర ప్రాంతాలవైపు వెళ్లే వాహనాలను ఆపి రికార్డులు పరిశీలించారు. ఆర్సీ, లైసెన్స్, హెల్మెట్ లేని వాహన చోదకులకు జరిమానా విధించారు.

16న జాబ్ మేళా

డోన్ టౌన్ : పట్టణంలోని పాతపేట హైస్కూల్లో ఈ నెల 16వ తేదీన తిరుపతికి చెందిన అమరరాజా ఇండస్ట్రీస్ ప్రతినిధులు జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు శుక్రవారం స్కూల్ కమిటీ ఒక ప్రకటనలో తెలిపింది. గురువారం ఉదయం 9గంటల నుంచి జాబ్ మేళా ప్రారంభం అవుతుందని, టెన్త్, ఇంటర్, ఐటీఐ పాస్ లేదా ఫెయిల్ అభ్యర్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు

- ప్రభుత్వ పథకాల అమలులో ఇతర రాష్ట్రాలకు ఆదర్శం
- జెడ్పీచైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి



మాట్లాడుతున్న జెడ్పీచైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి.



వైఎస్సార్‌సీపీ జెండాను ఆవిష్కరిస్తున్న కాటసాని ఓబులరెడ్డి, నాయకులు



ఆకుమల్లలో పార్టీ జెండాను ఆవిష్కరిస్తున్న కేడీసీసీ బ్యాంక్ డైరెక్టర్ గుండం సూర్య ప్రకాష్ రెడ్డి, నాయకులు

కొలిమిగుండ్ల: రాజకీయాలకు అతీతంగా అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందజేసిన ఘనత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వానికి దక్కుతుందని జెడ్పీ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి పేర్కొన్నారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న తీరును ఇతర రాష్ట్రాల ప్రతినిధులు అధ్యయనం చేస్తున్నారని గుర్తు చేశారు. మండల కేంద్రం కొలిమిగుండ్ల రెండవ గ్రామ సచివాలయ పరిధిలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం నాయకులతో కలిసి వైఎస్సార్‌సీపీ జెండాను ఆవిష్కరించారు. గ్రామ సచివాలయం ఆవరణలో సంక్షేమ పథకాల బోర్డును నాయకులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జెడ్పీ చైర్మన్ మాట్లాడుతు పేదల ఆర్థికాభివృద్ధే లక్ష్యంగా సీఎం జగనన్న పాలన సాగిస్తున్నారన్నారు. పాలనలో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చి రోల్‌మోడల్‌గా రాష్ట్రాన్ని తీర్చిదిద్దుతున్నారని చెప్పారు. ప్రజల కష్టాలు గ్రామ స్థాయిలోనే పరిష్కరించేలా చేసిన ఏకైక సీఎం జగన్‌మోహన్‌రెడ్డి అని కొనియాడారు. కార్యక్రమంలో సర్పంచ్ శివరాముడు, ఎంపీటీసీ సభ్యుడు వెంకట రమణ, ఎంపీడీఓ ప్రసాద్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు అంబటి గుర్విరెడ్డి, జిల్లా ప్రచార విభాగం అధ్యక్షుడు పేరం సత్యనారాయణరెడ్డి, జిల్లా సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు లాయర్ మహేశ్వరరెడ్డి, జేసీఎస్ మండల కన్వీనర్ మొలక రాజారెడ్డి, సచివాలయ కన్వీనర్ ఎంకే నాయుడు, నాయకులు పేరం బ్రదర్స్, నందకిషోర్‌రెడ్డి, పులి ప్రకాష్‌రెడ్డి, రామసుబ్బయ్య, మాజీ సర్పంచ్ రమణయ్య, మాజీ ఎంపీటీసీ సభ్యుడు జయరామకృష్ణుడు పాల్గొన్నారు.

సంజామల: వలంటీర్లు, గృహసారథులు, సచివాలయ కన్వీనర్లుజగనన్న ప్రభుత్వం నాలుగున్నారేళ్లలో ప్రజలకు చేసిన మేలును ఇంటింటికీ వెళ్లి తెలియజేయాలని వైఎస్సార్‌సీపీ రాష్ట్ర అదనపు కార్యదర్శి, కేడీసీసీ బ్యాంక్ డైరెక్టర్ గుండం సూర్య ప్రకాష్ రెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం సంజామల మండలం ఆకుమల్ల సచివాలయంలో నిర్వహించిన పల్లెకు పోదాం, వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. ముందుగా సచివాలయంలో ఏర్పాటు చేసిన అభివృద్ధి డిస్‌ప్లే బోర్డును ఎంపీడీఓ నాగకుమార్, మండల స్థాయి అధికారులతో కలసి గుండం సూర్యప్రకాష్ రెడి, సర్పంచ్ నూలి చిన్న వెంకటయ్య, వైఎస్సార్‌సీపీ నాయకులు, ఆకుమల్ల సొసైటీ చైర్మన్ గౌరిగారి నాగేశ్వరెడ్డి, గౌరిగారి వేంకట్వేర్ రెడ్డి, గౌరిగారి వంశీధర్ రెడ్డి ఆవిష్కరించారు. అనంతరం ఆకుమల్ల బస్‌స్టాండ్‌లో దివంగత వైఎస్సార్ విగ్రహానికి పూలమాలు వేశారు. వైఎస్సార్‌సీపీ జెండాను ఆవిష్కారించారు. మండల సచివాలయ కన్వీనర్ సుధాకర్ రెడ్డి, నాయకులు గౌరిగారి మహేశ్వర్ రెడ్డి, మల్లికార్జున రెడ్డి, రమేష్ రెడ్డి, సుబ్బారెడ్డి, ఉయ్యాలవాడ కాశింబాషా పాల్గొన్నారు.

బనగానపల్లె : సామాజిక సాధికారతకు సీఎం వైఎస్ జగన్ పెద్దపీటవేసినట్లు ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి తనయుడు, వైఎస్సార్‌సీపీ నేత కాటసాని ఓబులరెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం పట్టణంలోని నాల్గవ గ్రామ సచివాలయ పరిధిలో పట్టణ సర్పంచ్ ఈసారి యల్లమ్మ అధ్యక్షతన ఏర్పాటు చేసిన ఏపీకి జగన్ ఎందుకు కావాలంటే కార్యక్రమానికి కాటసాని ఓబులరెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం జగన్ పాలనలో పార్టీలు, కులాలు, మతాలకు అతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందుతున్నాయన్నారు. మండల వైఎస్సార్‌సీపీ కన్వీనర్ జనార్దన్‌రెడ్డి మాట్లాడుతూ గత టీడీపీ పాలన, నేటి వైఎస్సార్‌సీపీ పాలనలో జరిగిన అభివృద్ధిని ప్రజలు గుర్తించాలన్నారు. ఎంపీడీఓ శివరామయ్య మాట్లాడుతూ బనగానపల్లె పట్టణంలో అభివృద్ధి, సంక్షేమానికి రూ.217 కోట్లు ఖర్చు చేసినట్లు పేర్కొన్నారు. జెడ్పీటీసీ సభ్యురాలు లక్ష్మీసుబ్బమ్మ, జిల్లా వైఎస్సార్‌సీపీ ప్రచార కార్యదర్శి సిద్దంరెడ్డి రామ్మోహన్‌రెడ్డి, నాయకులు కంబగిరి, సుబ్రహ్మణ్యం, మోహన్ రెడ్డి, ముస్లిం మైనార్టీ నాయకులు అబ్దుల్‌ఖైర్,ఫైజ్, అత్తార్‌జాహెద్, అనిల్‌హుస్సేన్ పాల్గొన్నారు.

అవుకు: ప్రజల వద్దకే సంక్షేమ పథకాలు అందజేస్తున్న వైఎస్సార్‌సీపీ ప్రభుత్వాన్ని మరోమారు ఆశీర్వాదించాలని అవుకు మండల వైఎస్సార్‌సీపీ కన్వీనర్ కాటసాని తిరుపాల్ రెడ్డి పిలుపునిచ్చారు. చనుగొండ్ల గ్రామంలో ఎంపీడీఓ వెంకటేశ్వర రెడ్డి ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్‌కు సీఎం జగన్ ఎందుకు కావాలంటే కార్యక్రమం నిర్వహించారు. ప్రభుత్వం నుంచి ప్రజలకు వర్తించిన పథకాలు, గ్రామాభివృద్ధికి ఖర్చు చేసిన వివరాల బోర్డును ఆవిష్కరించారు. సచివాలయ సిబ్బంది, వలంటీర్లు ఇంటింటికీ తిరిగి ప్రభుత్వం నుంచి వర్తించిన లబ్ధి వివరాలను ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో ఈఓఆర్డీ రామకృష్ణవేణి, నాయకులు రామిరెడ్డి, అయ్యపురెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మేలు చేసిన ప్రభుత్వాన్ని ఆదరించండి



సమావేశంలో మాట్లాడుతున్న కర్రా గిరిజా హర్షవర్ధన్‌రెడ్డి

కోవెలకుంట్ల: పాదయాత్ర సమయంలో ఇచ్చిన ప్రతి హామీ అమలు చేసి ప్రజలందరికీ మేలు చేసిన సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వాన్ని మరోసారి ఆదరించాలని ఏపీ ఇరిగేషన్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్‌పర్సన్ కర్రా గిరిజా హర్షవర్ధన్‌రెడ్డి కోరారు. శుక్రవారం మండలంలోని బిజనవేముల లో పల్లెకు పోదాం కార్యక్రమం నిర్వహించారు. చైర్‌పర్సన్‌తోపాటు ఎంపీపీ భీమిరెడ్డి రమాదేవి, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు బీవీ నాగార్జునరెడ్డి, సచివాలయాల మండల కన్వీనర్ మధుసూదన్‌రెడ్డి, ఉపసర్పంచ్ జీసీఆర్ సూర్యనారాయణరెడ్డి, వెలగటూరు, బిజనవేముల గ్రామాల సర్పంచ్‌లు ఎల్వీ సుధాకర్‌రెడ్డి, గజ్జెల పక్కీరమ్మ, భీమిరెడ్డి ప్రతాప్ రెడ్డి తదితరులు హాజరయ్యారు. ముందుగా గ్రామ సచివాలయ ఆవరణలో సంక్షేమ, అభివృద్ధి పథకాల బోర్డులను ఆవిష్కరించిన అనంతరం పార్టీ జెండాను ఎగుర వేశారు. ప్రతి ఇంటికీ వెళ్లి నాలుగున్నరేళ్లలో ఆయా కుటుంబాలకు చేకూరిన లబ్ధిని వివరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలకు వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో మేలు జరిగిందన్నారు. ఎంపీపీ రమాదేవి మాట్లాడుతూ బిజనవేముల గ్రామంలో గడిచిన నాలుగున్నరేళ్లలో 863 మంది లబ్ధిదారులకు రూ. 18.95 కోట్లు, వివిధ అభివృద్ధి పనులకు రూ. 6.80 కోట్లు వెచ్చించామన్నారు. కార్యక్రమంలో ఎంపీడీఓ సయ్యదున్నీసా, ఏఓ నిరంజన్, ఎంఈఓ వెంకటసుబ్బయ్య, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ గీతాలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

రాజకీయాలకు అతీతంగా సంక్షేమ పథకాలు



మాట్లాడుతున్న నగర పంచాయతీ చైర్మన్



సంక్షేమ బోర్డును ఆవిష్కరిస్తున్న ఎంపీపీ



మహిళలకు సంక్షేమ పథకాల గురించి వివరిస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు



కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎంపీపీ రేగటి రాజశేఖర్‌రెడ్డి

బేతంచెర్ల: రాజకీయాలు,కులమతాలకు అతీతంగా అర్హులందరికీ సంక్షేమ పథకాలు వర్తింపజేసిన ఘనత సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి కి దక్కిందని నగర పంచాయతీ చైర్మన్ చలం రెడ్డి, వాల్మీకి ఫెడరేషన్ డైరక్టర్ మురళీ కృష్ణ, సింగిల్ విండో అధ్యక్షులు నారాయణ పేర్కొన్నారు. శుక్రవారం పట్టణంలోని 2వ సచివాలయం పరిధిలో ఏపీకి జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమాన్ని కమిషనర్ రమేష్ బాబు, సచివాలయం ఇన్‌చార్జ్ తేజేశ్వర్‌రెడ్డి, పట్టణ వైఎస్సార్‌సీపీ కన్వీనర్ ఖాజా హుస్సేన్, కౌన్సిలర్ ఇబ్రహీమ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం నాలుగున్నరేళ్ల పాలనలో రూ.31 కోట్లతో జరిగిన అభివృద్ధికి సంబంధించిన బోర్డును ఆవిష్కరించారు. అనంతరం కొత్తబస్టాండు ఓవర్ హెడ్ ట్యాంక్ సమీపాన, శ్రీనగర్ కాలనీల్లో వైఎస్సార్ పార్టీ జెండాలను ఆవిష్కరించారు.

సిమెంట్ నగర్ గ్రామంలో..

మండల పరిధిలోని సిమెంట్ నగర్ 1వ సచివాలయం పరిధిలో ఇన్‌చార్జ్ ఎంపీడీఓ దస్తగిరి బాబు, సర్పంచ్ ఏస్తేరమ్మ, ఉప సర్పంచ్ మమత, ఎంపీటీసీలు శాంతి, ఇందిర ఆధ్వర్యంలో జరిగిన పల్లెకు పోదాం, ఏపీకి జగనే ఎందుకు కవాలంటే కార్యక్రమంలో గ్రామంలో జరిగిన అభివృద్ధి, సంక్షేమ పథకాల బోర్డును ఎంపీపీ బుగ్గన నాగభూషణం రెడ్డి, రాష్ట్ర ఉర్దూ అకాడమీ కమిటీ సభ్యులు మూర్తుజావలీ, స్టేట్ మైనార్టీ కార్పొరేషన్ డైరక్టర్ ఖాజా ఆవిష్కరించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ నాల్గున్నరేళ్ల ప్రభుత్వ పాలనలో ప్రభుత్వం ప్రజా సంక్షేమానికి, అభివృద్ధికి రూ. 13,95,20,801 ఖర్చు చేసినట్లు వెల్లడించారు. అనంతరం వైఎస్సార్‌సీపీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం వైఎస్సార్‌సీపీ జెండాను ఆవిష్కరించారు. దివంగత వైఎస్సార్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ తిరుమలేశ్వర్ రెడ్డి, వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకులు బాబుల్ రెడ్డి, గూని నాగరాజు ,అజాం, చంద్రశేఖర్ రెడ్డి , యాకోబ్,వస్సూర్ బాషా, శంకరయ్య, శేక్షావలీ, బాబా, జాకబ్, ముస్తఫా, కుమార్, ఓం శివ, గ్రామ సర్పంచ్ ఏస్తేరమ్మ, ఎంపీటీసీలు శాంతి, ఇందిరమ్మ, పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధే లక్ష్యం

డోన్ రూరల్ : సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి గ్రామాల అభివృద్ధే లక్ష్యంగా పాలన సాగిస్తున్నారని చేస్తుందని ఎంపీపీ రేగటి రాజశేఖర్‌రెడ్డి అన్నారు. మండల పరిధిలోని చిన్నమల్కాపురం గ్రామంలో శుక్రవారం ఈఓఆర్డీ జయరాం ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్‌కు సీఎం జగనన్నే ఎందుకు కావాలంటే... కార్యాక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ ఈ నాలుగు సంవత్సరాలలో ప్రతి ఇంటికీ ప్రభుత్వ పథకాలు అందాయన్నారు. సీఎం జగనన్న ప్రజలకు ఇచ్చిన హామీలన్నింటినీ అమలు చేశారన్నారు. కార్యక్రమంలో మాజీ మార్కెట్ యార్డు చైర్మన్ రామచంద్రుడు, జెడ్పీటీసీ రాజ్‌కుమార్ యాదవ్, ఉపసర్పంచ్ రాజేశ్వరరెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు బద్దల నాగరాజ్, మద్దయ్య, దాస్, తదితరులు పాల్గొన్నారు.

వైఎస్ జగన్ సారథ్యంలోనే రాష్ట్రాభివృద్ధి

ప్యాపిలి: సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి సారథ్యంలోనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని జెడ్పీటీసీ సభ్యులు బోరెడ్డి శ్రీరామిరెడ్డి, వ్యవసాయ సలహా మండలి చైర్మన్ మెట్టు వెంకటేశ్వర్ రెడ్డి, వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి శ్యాంసుందర్ రెడ్డి, మండల అధ్యక్షుడు, జేసీఎస్ కన్వీనర్ బొర్రా మల్లికార్జునరెడ్డి, ఏపీఐసీసీ డైరెక్టర్ బోరెడ్డి పుల్లారెడ్డి అన్నారు. మండల పరిధిలోని బూరుగల గ్రామంలో శుక్రవారం 'ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలి' కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు ప్రజల వద్దకు వెళ్లి ప్రభుత్వం నుంచి వారికి అందిన లబ్ధి గురించి వివరించారు. గతంలో ఏ ప్రభుత్వం అమలు చేయని విధంగా సంక్షేమ పథకాలను వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అమలు చేస్తున్నట్లు వారు తెలిపారు. ఆర్థికశాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి డోన్‌ను ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతున్నారని చెప్పారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు తులసిరెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పెయ్యదూడలను సంరక్షించాలి

- జాయింట్ డైరెక్టర్ లావణ్య లక్ష్మి



పశువైద్యశాలను సందర్శించిన జాయింట్ డైరెక్టర్ లావణ్య లక్ష్మి

కోవెలకుంట్ల: పెయ్యదూడలు వివిధ వ్యాధుల బారిన పడకుండా సంరక్షించుకోవాలని పశు సంవర్ధశాఖ ముఖ్య కార్యాలయ జాయింట్ డైరెక్టర్ లావణ్య లక్ష్మి సూచించారు. శుక్రవారం కోవెలకుంట్ల పశువైద్యశాలను ఆమె తనిఖీ చేశారు. ఆసుపత్రిలో అందుబాటులో ఉన్న మందులు, వ్యాక్సినేషన్ తదితర రికార్డులను పరిశీలించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ 4–8 మాసాల లోపు పెయ్యదూడలకు బ్రూసెల్లోసిస్ వ్యాధి సోకే ప్రమాదం ఉందని, ఈ వ్యాధి జంతువుల నుంచి మనుష్యులకు కూడా సంక్రమిస్తుందన్నారు. ముందు జాగ్రత్తగా పెయ్యదూడలకు టీకాలు వేయించాలన్నారు. టీకాలు అన్ని పశువైద్యశాలల్లో అందుబాటులో ఉన్నాయని, పాడి రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో పశు సంవర్ధక శాఖ ఏడీ బ్రహ్మం, పశువైద్యాధికారి కృష్ణకుమార్, పశువైద్య సిబ్బంది పాల్గొన్నారు.

సంక్షిప్తం

మూఢ నమ్మకాలు వీడితేనే అభివృద్ధి

డోన్ టౌన్ : మూఢ నమ్మకాలు వీడితేనే అభివృద్ధి సాధ్యం అవుతుందని జన విజ్ఞాన వేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి మాణిక్యంశెట్టి అన్నారు. పట్టణంలో జరుగుతున్న చెకుముకి టాలెంట్ టెస్ట్ పరీక్షలు పరీక్షలను ఆయన పరిశీలించారు. పరీక్షలు నిర్వహించడానికి సహకరించిన ప్రధానోపాధ్యాయులకు జన విజ్ఞాన వేదిక జిల్లా అధక్షులు నాగరాజు,ప్రధాన కార్యదర్శి మాణిక్యంశెట్టిలు కృతజ్ఞతలు తెలిపారు.

ప్యాపిలి: విద్యార్థుల్లో శాస్త్రీయ అవగాహన కల్పించేందుకే చెకుముకి సైన్సు టాలెంట్ పరీక్ష నిర్వహించినట్లు జనవిజ్ఞాన వేదిక జిల్లా నాయకులు అబ్దుల్ లతీఫ్, డోన్ డివిజన్ అధ్యక్షులు సర్వజ్ఞమూర్తి అన్నారు. జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో శుక్రవారం మండలంలోని పలు ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో చెకుముకి టాలెంట్ టెస్టు నిర్వహించారు.

– ప్రపంచ సైన్స్ దినోత్సవం పురస్కరించుకుని శుక్రవారం పాతపేట హైస్కూల్లో విద్యార్థులకు మూఢ నమ్మకాలకు,శాస్త్రీయ కోణాలపై హెచ్‌ఎం వెంకట సుబ్బారెడ్డి అవగాహన కల్పించారు. సైన్స్ పురోగతి, లాభాలు గురించి వివరించారు.

వ్యక్తిపై పెట్రోల్ పోసి బెదిరింపు...

డోన్ టౌన్ : రియల్ ఎస్టేట్ వ్యాపారంలో మనస్పర్థలు వచ్చి ఇద్దరి మధ్య నెలకొన్న వివాదం దాడులకు దారితీసింది. పట్టణ పోలీసులు తెలిపిన వివరాల మేరకు కొత్తపేటకు చెందిన దేశాయి శివరామిరెడ్డి, సిద్దారెడ్డిల మధ్య కొన్నినెలలుగా ప్లాట్ల వ్యాపారంలో మన స్పర్థలు నెలకొన్నాయన్నారు. శుక్రవారం జాడీల ఫ్యాక్టరీ వద్ద సిద్దారెడ్డి శివరామిరెడ్డిపై పెట్రోల్ పోసి బెదిరించినట్లు పోలీసులు తెలిపారు. శివరామిరెడ్డి తప్పించుకుని పోలీసులను ఆశ్రయించాడు. బాధితుడి ఫిర్యాదు మేరకు సిద్ధార్థరెడ్డిపై దాడి కేసు నమోదు చేసినట్లు పట్టణ పోలీసులు తెలిపారు.

మైనర్ బాలిక వివాహాన్ని అడ్డుకున్న అధికారులు

బనగానపల్లె రూరల్ : మండలంలోని పలుకూరు గ్రామంలో జరుగుతున్న మైనర్ బాలిక వివాహాన్ని శుక్రవారం జిల్లా స్త్రీ శిశుసంక్షేమ శాఖ అధికారులు అడ్డుకున్నారు. ముల్లాబషీర్ అహమ్మద్ తనకూతురు(మైనర్‌బాలిక)కు వివాహం చేస్తున్నారని గుర్తు తెలియని ఓ వ్యక్తి హెల్ప్‌లైన్ సెంటర్ 1098కు సమాచారం ఇచ్చారు. స్పందించిన హెల్ప్‌లైన్ కోఆర్డినేటర్ సుంకన్న డిస్ట్రిక్ట్ చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్ శారదలు బనగానపల్లె సీడీపీఓ ఉమామహేశ్వరమ్మకు సమాచారం ఇచ్చారు. వివాహం జరుగుతున్న ఇంటి వద్దకు వెళ్లి వివాహం నిలిపివేశారు. బాలికను నంద్యాలలోని కస్తూర్బాలో చేర్పించినట్లు సీడీపీఓ ఉమా మహేశ్వరమ్మ తెలిపారు. కార్యక్రమంలో మండల ఇన్‌చార్జీ తహసీల్దార్ కిశోర్‌కుమార్‌రెడ్డి, డీసీపీ యూనిట్ సోషల్ వర్కర్ శ్వేత, నరసింహులు, కో ఆర్డినేటర్ వెంకటతిమ్మారెడ్డి, సూపర్‌వైజర్ జమీలా, ఎంఎస్‌కే ప్రసన్న హసీనా తదితరులు పాల్గొన్నారు.

నాటుసారా విక్రేత అరెస్టు

బేతంచెర్ల: మండల పరిధిలోని ముద్దవరం మారెమ్మ ఆలయం సమీపాన నాటు సారా విక్రయిస్తున్న పెద్ద మద్దయ్యను అదుపులోకి తీసుకున్నట్లు ఎస్‌ఐ శివ శంకర్ నాయక్ శుక్రవారం తెలిపారు. అతని నుంచి 10లీటర్ల నాటుసారా స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేశామన్నారు.

సత్కారం

డోన్ టౌన్ : డోన్ పర్యటనకు వచ్చిన నంద్యాల జిల్లా ట్రెజరీ అధికారిణి లక్ష్మీదేవిని స్థానిక పెన్షనర్ల సంఘం కార్యాలయంలో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో డోన్ ట్రెజరీ అధికారి రఘునందన్,పెన్షనర్ల సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

పాడి పశువులకూ హెల్త్ కార్డులు

బనగానపల్లె రూరల్ : రాష్ట్ర ప్రభుత్వం పాడి పశువులకు హెల్త్‌కార్డులు జారీ చేస్తున్నట్లు ఉమ్మడి జిల్లాల ప్రత్యేక అధికారిణి డాక్టర్ లావణ్య తెలిపారు. శుక్రవారం మండలంలోని నందవరం, యాగంటిపల్లె నందివర్గం, బనగానపల్లె పశువైద్యశాలలను ఆమె తనిఖీ చేశారు. రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా డాక్టర్ లావణ్య మాట్లాడుతూ ప్రభుత్వం రైతుల ఆర్థికాభివృద్ధికి పలు పలు రకాల సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని, పశు కిసాన్ క్రెడిట్ కార్డుల రూపంలో బ్యాంకుల ద్వారా పాడి రైతులకు రుణసదుపాయం కల్పించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో ఏడీఏ కేవీ బ్రహ్మం పశువైద్యులు రామ్‌కుమార్‌రెడ్డి, బ్రహ్మానందరెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి పాల్గొన్నారు.

వరకట్న వేధింపుల కేసు నమోదు

కోవెలకుంట్ల: మండలంలోని వల్లంపాడు గ్రామానికి చెందిన ఓ వ్యక్తిపై శుక్రవారం వరకట్న వేధింపుల కేసు నమోదు చేసినట్లు రేవనూరు ఎస్‌ఐ కల్పన తెలిపారు. ఎస్‌ఐ సమాచారం మేరకు గ్రామానికి చెందిన చిన్నమద్దిలేటికి బనగానపల్లె పట్టణానికి చెందిన వెంకటేశ్వరితో 13 సంవత్సరాల క్రితం వివాహం జరిగింది. వీరికి ముగ్గురు పిల్లలు. కొంతకాలం నుంచి భార్యపై అనుమానం పెంచుకోవడంతోపాటు మానసికంగా, శారీరకంగా వేధింపులకు గురి చేస్తున్నాడు. ఈ మేరకు వెంకటేశ్వరి రేవనూరు పోలీసులను ఆశ్రయించింది. బాధితురాలి ఫిర్యాదు మేరకు చిన్నమద్దిలేటిపై 498 ఏ సెక్షన్ కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ పేర్కొన్నారు.

నూర్‌బాషా సంఘం మండల అధ్యక్షుడిగా చిన్న హుస్సేన్

కోవెలకుంట్ల: నూర్‌బాష సంఘం కోవెలకుంట్ల మండల అధ్యక్షుడిగా పట్టణానికి చెందిన చిన్న హుస్సేన్‌ను శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బాజీ ఆదేశాల మేరకు మండల కమిటీని ఎన్నుకున్నారు. దూదేకుల సామాజికవర్గం అభ్యున్నతికి తన వంతు కృషి చేస్తా మని ఈ సందర్భంగా చిన్న హుస్సేన్ తెలిపారు.

వాహనాల తనిఖీ

డోన్ రూరల్ : మండల పరిధిలోని టోల్ ప్లాజా వద్ద శుక్రవారం ఆర్‌టీఓ క్రాంతికుమార్ వాహనాల తనిఖీ నిర్వహించారు. ఏడు వాహనాలకు సరైన రికార్డులు లేకపోవడంతో రూ. 49,600 జరిమానా విధించినట్లు ఆర్‌టీఓ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాహనచోదకులు అన్ని రికార్డులు సక్రమంగా ఉండేలా చూసుకోవాలని సూచించారు. రోడ్డు నిబంధనలు పాటించుకుంటే చర్యలు తప్పవని హెచ్చరించారు.

నేడు డయల్ యువర్ డీఎం

కోవెలకుంట్ల: స్థానిక ఆర్టీసీ డిపోలో శనివారం డయల్ యువర్ డీఎం కార్యక్రమం నిర్వహించనున్నట్లు డిపో మేనేజర్ తిరుపతయ్య తెలిపారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ డిపో పరిధిలోని రూట్లలో తిరిగే బస్సు సర్వీసులపై సూచనలు, సలహాలు, ఫిర్యాదులు అందజేయాలన్నారు. ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు కార్యక్రమం కొనసాగుతుందన్నారు. 9959225798 నంబర్‌కు ఫోన్ చేసి సమస్యలు తెలియజేయాలని సూచించారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

డోన్ టౌన్ : పట్టణంలోని కర్నూలు, నంద్యాల రైల్వే గేట్ల సమీపంలో డబుల్ లైన్ పనుల కారణంగా శనివారం ఉదయం కరెంటు సరఫరాలో అంతరాయం ఉంటుందని ఏఈ నాగేశ్వరరెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. కొండపేట, పాతపేట కాలనీల్లో ఉదయం 10 నుంచి సాయంత్రం 5గంటల వరకు కరెంటు ఉండదని, ప్రజలు సహకరించాలని కోరారు.

ఓటర్ల జాబితా పకడ్బందీగా రూపొందించాలి



బీఎల్‌వోలను ఉద్దేశించి మాట్లాడుతున్న ఆర్డీఓ వెంకటరెడ్డి

డోన్ టౌన్ : ఓటర్ల జాబితా పకడ్బందీగా రూపొందించాలని, విమర్శలకు ఏ మాత్రం తావివ్వకుండా నియమనిబంధనలు పాటించాలని ఆర్డీఓ వెంకటరెడ్డి బూత్ లెవల్‌అధికారులు, సూపర్‌వైజర్లను ఆదేశించారు. స్థానిక రోడ్లు భవనాల శాఖ నూతన అతిథి గృహంలో శుక్రవారం డోన్, ప్యాపిలి మండలాలకు చెందిన బీఎల్‌ఓలు, సూపర్ వైజర్లతో ఓటర్ల జాబితాపై నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆర్డీఓ మాట్లాడారు. కొత్తగా ఓటర్ల నమోదుకు ఫారం6, తొలగింపులు, మార్పులు చేర్పులకు ఫారం 7,8లను ఖచ్చితంగా వినియోగించాలని ఆదేశించారు. ఇంటింటికి తిరుగుతూ ఖచ్చితమైన వివరాలు సేకరించిన తరువాతే తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అనంతరం పాత కొత్త ఓటర్ల జాబితాలను సరి చూస్తూ వివరాలు అడిగి తెలుసుకున్నారు. తహసీల్దార్లు విద్యా సాగర్, చంద్రశేఖర్‌వర్మ తదితరులు పాల్గొన్నారు.

నిర్లక్ష్యం వహిస్తే చర్యలు

బేతంచెర్ల : ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ఓటర్ల జాబితాల్లో తప్పులు లేకుండా చూడాలని, బీఎల్‌వోలు, సూపర్ వైజర్లు నిర్లక్ష్యం చేస్తే చర్యలు తప్పవని డోన్ ఆర్డీఓ వెంకట రెడ్డి హెచ్చరించారు. శుక్రవారం స్థానిక తహసీల్దార్ కార్యాయలంలో డీటీ సత్యదీప్, ఈఓ ఆర్డీ వెంకట రంగనాయకులు ఆధ్వర్యంలో బూత్ లెవల్ అధికారులు, సూపర్ వైజర్లతో ఓటర్ల జాబితాపై సమావేశం నిర్వహించారు. కొన్ని గ్రామాల్లో డెత్ కేసులకు సంబంధించి అప్‌డేట్ ఎందుకు చేయలేదని ఆర్డీఓ ప్రశ్నించారు. ఇలాగే నిర్లక్ష్యం చేస్తే క్రిమినల్ చర్యలు తప్పవని హెచ్చరించారు.

ప్రజా సమస్యలపై నిరక్ష్యం తగదు


- ఎంపీపీ పోచ రమాదేవి



సమావేశంలో మాట్లడుతున్న ఎంపీపీ పోచ రమాదేవి

సంజామల: ప్రజా సమస్యలపై అధికారులు నిరక్ష్యం తగదని ఎంపీపీ పోచా రమాదేవి హెచ్చరించారు. శుక్రవారం మండల ప్రజా పరిషత్ కార్యలయంలో ఎంపీపీ అధ్యక్షతన ఎంపీడీఓ నాగ కుమార్ ఆధ్వర్యంలో మండల సర్వసభ్య సమావేశం జరిగింది. ముందుగా వివిధ శాఖల అధికారులు తమ పరిధిలో జరిగిన అభివృద్ధి పనుల పురోగతిని వివరించారు. హౌసింగ్ నిర్మాణ పనులు వేగవంతంగా సాగుతున్నాయని ఏఈ బాలచంద్రుడుని అభినందించిన ఎంపీపీ కొన్ని శాఖల అధికారులు నిరక్ష్యం వహిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి గాంధీజీ కలలు కన్న గ్రామ స్వరాజ్యం సాకారం దిశగా కృషి చేస్తున్నారని, ఆ దిశగా అధికారులు ప్రజలకు సేవలు అందజేయాలని సూచించారు. ప్రత్యేకించి సచివాలయాల ఉద్యోగులు ప్రజలకు అందుబాటులో ఉండాలని, ఎప్పటికప్పుడు ప్రజాసమస్యల పరిష్కారానికి కృషి చేయాలన్నారు. రామిరెడ్డి పల్లెకు విద్యార్థి బస్ సౌకర్యం కల్పించాని రెండు నెలల క్రితం కోరామని, అయినా డీఎం నుంచి ఎలాంటి స్పందన లేదని అసహనం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో కేడీసీసీ బ్యాంక్ డైరెక్టర్ గుండం సూర్య ప్రకాష్ రెడ్డి, వైస్ ఎంపీపీ చిన్నబాబు, రాజశేఖర్ రెడ్డి, డిప్యూటీ తహసీల్దార్ అనిల్, మాజీ సర్పంచ్ పోచా వెంకట్రామిరెడ్డి, సర్పంచ్‌లు అసద్‌అల్లిఖాన్, రమాదేవి, అరుణమ్మ, వెంకటయ్య, కో ఆప్షన్ మెంబర్ సాయి, మండల అధికారులు విజయకుమార్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, ప్రకాష్ కావ్య, శేఖర్ పాల్గొన్నారు.

అంగన్‌వాడీ భవన నిర్మాణానికి భూమి పూజ



భూమి పూజ చేస్తున్న గుండం, ఎంపీపీ పోచ రమాదేవి

సంజామల: మండల కేంద్రం సంజామలలో రూ.9 లక్షలతో చేపట్టిన అంగన్‌వాడీ కేంద్రం నూతన భవనం నిర్మాణానికి శుక్రవారం వైఎస్సార్‌సీపీ రాష్ట్ర అదనపు కార్యదర్శి, కేడీసీసీ బ్యాంక్ డైరెక్టర్ గుండం సూర్య ప్రకాష్ రెడ్డి, ఎంపీపీ పోచా రమాదేవి భూమి పూజ చేశారు. అదేవిధంగా ఎంపీడీఓ కార్యాలయం ఆవరణలో రూ.5 లక్షలతో చేపట్టిన సీసీ రోడ్డు పనుల నిర్మాణానికి భూమిపూజ నిర్వహించారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ చిన్న బాబు, రాజశేఖర్ రెడ్డి, ఎంపీడీఓ నాగకుమార్, ఏఓ విజయకుమార్ రెడ్డి,ఎంఈఓ ఈశ్వరయ్య, ముక్కమల్ల మాజీ సర్పంచ్ పోచ వెంకట్రామిరెడ్డి, పంచాయితీరాజ్ ఏఈ తదిదరులు పాల్గొన్నారు.